క్లుప్తంగా

జాతీయ లోక్ అదాలత్ సభ్యుల నియామకం

హుజూర్‌నగర్ : పట్టణంలోని న్యాయస్థానాల ప్రాంగణంలో ఈనెల 8న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌కు సభ్యులను నియమిస్తూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాంశ్రీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండవ అదనపు జిల్లా న్యాయస్థాన బెంచ్‌కి ప్రిసైడింగ్ అధికారిగా రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాంశ్రీ, సభ్యులుగా చక్రాల వెంకటేశ్వర్లు, షేక్ సైదా హుస్సేన్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు బెంచ్‌కి ప్రిసైడింగ్ అధికారిగా సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్, సభ్యులుగా కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెంచ్‌కి ప్రిసైడింగ్ అధికారిగా జూనియర్ సివిల్ జడ్జి భవ్యశ్రీ, సభ్యులుగా కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జున వ్యవహరిస్తారని జడ్జి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. లోక్ అదాలత్ విజయవంతం చేయడానికి సభ్యులు కృషి చేయాలని కోరారు.

విజయదుర్గ ఆలయంలో అసిస్టెంట్ కమిషనర్ పూజలు



పూజలు నిర్వహిస్తున్న దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్‌శర్మ

నేరేడుచర్ల : పట్టణంలోని విజయదుర్గ ఆలయంలో దేవాదాయ శాఖ ఉమ్మడి నల్లగొండ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్‌శర్మ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొణతం చిన వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో భాస్కర్ శర్మను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోమప్ప ఆలయ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, నాగండ్ల శ్రీధర్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, లక్ష్మారెడ్డి, సురేష్, పురుషోత్తంరెడ్డి ఉన్నారు.

ఆలయాల నిర్మాణానికి విరాళం అందజేత



నగదు అందజేస్తున్న విరాళ కమిటీ సభ్యులు

కోదాడరూరల్ : మండలంలోని అడ్లూరులో నూతనంగా శివాలయం నిర్మాణానికి రూ.1,53000, అదేవిధంగా కోదాడ పట్టణంలోని రామాలయం అభివృద్ధికి రూ.1,53000 ను ఎన్ఆర్ఐలు నారపరాజు లక్ష్మీనారాయణ–పింగళి అమూల్యరెడ్డి దంపతుల కుమార్తెలు హర్షిణి, మేఘన అందజేశారు. ఆ విరాళాన్ని గురువారం ఆయా ఆలయాల నిర్వాహకులకు విరాళ కమిటీ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో సేకు రమేష్, బండారు శ్రీనివాసరావు, జూలూరు బసవయ్య, నరసింహారావు, గరిడేపల్లి లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉందాం



రఘు కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న ఐజేయూ నాయకులు

కోదాడరూరల్ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టు రఘు కుటుంబానికి తోటి జర్నలిస్టులందరం అండగా ఉందామని జిల్లా ప్రెస్ క్లబ్ ఐజేయూ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి అన్నారు. గురువారం కోదాడలో రఘు కుటుంబానికి ఐజేయూ ఆధ్వర్యంలో రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సలిగంటి మురళి, అవుల మల్లికార్జున్, పల్లపు శ్రీనివాస్, దామోదర్, అజయ్, వెలిశాల శ్రీనివాస్, కరుణాకర్, రమేష్, నాగరాజు ఉన్నారు.

పదేళ్లుగా సేవ చేయడం అభినందనీయం



పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న మౌలానా అహ్మద్ నద్వి

కోదాడరూరల్ : గత పదేళ్లుగా పేద ముస్లింలకు బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ మౌలానా అహ్మద్ నద్వి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు ముస్లిం పెద్దలు అన్నారు. గురువారం పట్టణంలో షాదీఖానాలో బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 700 మంది పేద ముస్లింలకు నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మౌలానా అహ్మద్ నద్వి మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో పేద ముస్లింలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ ట్రస్ట్ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

అప్రోచ్ రోడ్డుకు రూ.10 కోట్లు

● మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ



స్కూల్ నిర్మాణానికి ఎంపిక చేసిన ప్రదేశంలో అప్రోచ్ రోడ్డును పరిశీలిస్తున్న ఆర్డీఓ, అధికారులు

చిలుకూరు: చిలుకూరు మండలం సీతారాంపురం గుట్టల్లో నిర్మించనున్న ఇంటిగ్రేటెట్ స్కూల్ అప్రోచ్ రోడ్డుకు రూ. 10 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం నియోజవర్గానికి ఒక ఇంటిగ్రేటెట్ స్కూల్‌ను నిర్మించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రెండో విడతలో కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు మండలం సీతారాంపురం గ్రామానికి ఇంటిగ్రేటెట్ స్కూల్ మంజూరు చేసింది. దీని నిర్మాణ పనులకు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు శంకుస్థాపన కూడా చేశారు.

2.5 కిలోమీటర్లు..

సీతారాంపురం గుట్టలో 1151 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో 22 ఎకరాల్లో ఈ ఇంటిగ్రేటెట్ స్కూల్ భవనాలను నిర్మించనున్నారు. అయితే ఈ భూమి కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారి పై సీతరాంపురం స్టేజీ నుంచి హుజూర్‌నగర్ వైపు అర కిలోమీటర్ దూరం లో జాతీయ రహదారి నుంచి 2.5 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. జాతీయ రహదారి నుంచి ఆ పాఠశాల వరకు ఉన్న డొంక రోడ్డు ఉంది. ఇక్కడ డబుల్ లేన్ల బీటీ రోడ్డు వేసేందకు ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలు రూ. 10 కోట్లు మంజూరు చేయించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ స్కూల్‌కు ఇప్పటికే రూ. 250 కోట్లు మంజూరు చేయించారు.

అప్రోచ్ రోడ్డుకు నిధులు మంజూరు చేయించాం



సీతారాంపురం గుట్టల్లో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ స్కూల్‌కు జాతీయ రహదారి నుంచి స్కూల్ వరకు అప్రోచ్ రోడ్డుకు రూ. 10 కోట్లు మంజూరు చేయించాం. త్వరలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నాం.

– ఎన్. పద్మావతిరెడ్డి, కోదాడ ఎమ్మెల్యే

కొడారు లక్ష్మయ్య మృతి బాధాకరం



లక్ష్మయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్, తదితరులు

చిలుకూరు : చిలుకూరు గ్రామానికి చెందిన కబడ్డీ సీనియర్ క్రీడాకారుడు కొడారు లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం గ్రామంలో లక్ష్మయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. లక్ష్మయ్య కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జనార్దన్, జిల్లా పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యుడు జానిమియా, తాళ్లూరి శ్రీనివాస్, షేక్ పాషా, అల్లి ఉపేందర్, మాదారపు శ్రీను, రఫి, పిల్లుట్ల వెంకయ్య, నర్సయ్య, సిద్దెల శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో అధికారుల తనిఖీ



బూరుగడ్డలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సివిల్ సప్లయ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు

హుజూర్‌నగర్, మేళ్లచెరువు : హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని రేషన్ దుకాణాల్లో సివిల్ సప్లయ్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం, బూరుగడ్డతో పాటు గరిడేపల్లి, పొనుగోడు గ్రామాల్లో ఒక్కో రేషన్ దుకాణం, హుజూర్‌నగర్ పట్టణంలో రెండు దుకాణాలు, మేళ్లచెరువు మండల కేంద్రంతో పాటు రేవూరు, కందిబండ గ్రామాల్లో రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణాల్లో రికార్డులను, నిల్వలను పరిశీలించారు. అనంతరం దుకాణదారులకు అధికారులు పలు సూచనలు చేశారు. వారి వెంట స్థానిక సివిల్ సప్లయ్ అధికారులు, రేషన్ డీలర్లు తదితరులు ఉన్నారు.

'పది'లో నూరుశాతం ఫలితాలు సాధించాలి

● జిల్లా విద్యాధికారి అశోక్



కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రీఫైనల్ పరీక్షలను పరిశీలిస్తున్న డీఈఓ అశోక్

మునగాల: ఈనెలలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి ఎ.అశోక్ సూచించారు. గురువారం మునగాల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉదయం స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. అనంతరం ఇటీవల ఇన్‌స్పైర్ బహుమతి పొందిన పాఠశాల విద్యార్థిని ఎం.బెస్లీని అభినందించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రీఫైనల్ పరీక్షలను పర్యవేక్షించారు. ఆ తర్వాత ముకుందాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బడి స్థితిగతులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు తగిన సూచనలు, సలహాలు అందజేశారు. పాఠశాలలో విద్యాప్రమాణాలను మెరుగుపరచాలని, ఇంటింటి సర్వే చేసి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన పోలీసు ఉన్నతాధికారి నంద్యాల కోటిరెడ్డి .. పాఠశాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకొని అభినందించారు. ఆయన వెంట మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి



కూలీలతో మాట్లాడుతున్న పీడీ అప్పారావు

నడిగూడెం : ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఓ వి.వి.అప్పారావు కోరారు. గురువారం నడిగూడెం మండలం కేశ్వాపురంలో కొనసాగుతున్న ఉపాధి పనులను తనిఖీ చేసిన అనంతరం ఆయన కూలీలతో మాట్లాడారు. పనికి తగ్గట్టు కూలి పడుతుందా లేదా , పనుల జరిగే చోట మౌలిక వసతులు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు హాజరు కావాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ దాసరి సంజీవయ్య, ఈసీ శ్రీను, టీఏ విజయ్, పంచాయతీ కార్యదర్శి అన్వర్, సిబ్బంది ఉన్నారు.


పాఠశాల అభివృద్ధికి సహకారం



పాండు రంగయ్యను సన్మానిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి నిమ్మల పాండురంగయ్య తన సతీమణి నిమ్మల రుక్మిణి జ్ఞాపకార్థం రూ. 10,016 పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్. శ్రీనివాస్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా పాండురంగయ్యను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.రాఘవారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్యాం సుందర్‌రావు, యాదయ్య, అనిల్‌కుమార్, ఏసుపాదం, లింగయ్య తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలి



ఐసీడీఎస్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అధికారి, సిబ్బంది

మునగాల : గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.నరసింహారావు సిబ్బందికి సూచించారు. గురువారం మునగాల మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో నడిగూడెం, మునగాల మండలాలకు చెందిన అంగన్‌వాడీ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన పోస్టర్‌ను ఆయన సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పారిజాత, సూపర్‌వైజర్లు సరిత, శ్రీలత, రజని, పోషణ అభియాన్ సిబ్బంది, విద్యాసాగర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.


ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలి

హుజూర్‌నగర్ : నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై నిపుణుల కమిటీతో సమగ్ర దర్యాప్తు చేయించి అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధ సంఘం) జిల్లా ప్రధాన కార్యదర్శి వై.సోమయ్య కోరారు. ఈమేరకు గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డీటీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టన్నెల్‌లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నరేష్, అంజయ్య, వీరస్వామి, మధు, రాకేష్, సుశీల, మంగమ్మ, కిట్టమ్మ, స్వర్ణ పాల్గొన్నారు.

పాఠశాలపై వివక్ష సరికాదు

గరిడేపల్లి : మండలంలోని గానుగుబండ ప్రాథమిక పాఠశాలపై అధికారులు వివక్ష చూపడం సరికాదని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సైదులు, లింగరాజులు అన్నారు. గురువారం మండలంలోని గానుగుబండ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మాట్లాడారు. ఈ పాఠశాల టీచర్లను డిప్యూటేషన్ల సాకుతో మండలంలోని ఇతర పాఠశాలలకు పంపించడం సరైన పద్ధతి కాదని, వారిని వెంటనే తిరిగి గానుగుబండ పాఠశాలకు పంపాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మస్తాన్ ఆలీ, నందిపాటి సతీష్, సలీం, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజం కోసం పాటుపడాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి పున్న నాగిని, సిబ్బంది

పాలకవీడు : క్షయ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలని మండల వైద్యాధికారి పున్న నాగిని అన్నారు. గురువారం పాలకవీడు మండల కేంద్రంలో నిర్వహించిన క్షయ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. 121 మందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వ్యాధి లక్షణాలు, నివారణ, పూర్తి చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఎల్‌హెచ్‌పీ శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పీలు రమ్య, రచన, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, ధనమ్మ, మమత, ఏఎస్ఎంలు విజయ, సుశీల, నాగేంద్ర, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

గడ్డిపల్లిలో స్థలం పరిశీలించిన కలెక్టర్



నవోదయ స్కూల్ నిర్మించే స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో జవహర్ నవోదయ పాఠశాల నిర్మాణానికి కేటాయించిన సర్వే నంబర్ 57లో గల 30 ఎకరాల ప్రభుత్వ భూమిని గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. అనంతరం గడ్డిపల్లి నుంచి రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించే స్థలం వరకు ఉన్న రోడ్డును ఆయన కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ డీఈ రమేష్, తహసీల్దార్ కవిత, ఆర్ఐ రాంబాబు, సర్వేయర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించాలి

● అదనపు కలెక్టర్ రాంబాబు



హుజూర్‌నగర్‌లోని లేఅవుట్‌లో స్థలాలను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

హుజూర్‌నగర్ : ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయికి వెళ్లి పూర్తిస్థాయిలో పరిశీలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. హుజూర్‌నగర్ పరిధిలో ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న లేఅవుట్‌లను గురువారం ఆయన పరిశీలించారు. లేఅవుట్‌లలో రోడ్లు, విద్యుత్, పార్క్, డ్రెయినేజీ తదితర మౌలిక వసతులు ఉన్నాయా లేవా అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని అన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకుని అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి శివ, డీటీ కత్తుల నాగేందర్, ఆర్ఐ గాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో ఉన్న వంటగదిని తనఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ రెహానా, వార్డెన్ మోమినా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు



నేరేడుచర్లలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్‌నగర్ : పట్టణంలో ఇంటర్ వార్షిక పరీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం పరీక్షకు ప్రభుత్వ జూనియర్‌లో 201 మంది విద్యార్థులకు గాను 198 మంది, ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో 225 మందికి 221 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయా కళాశాలల చీఫ్ సూరింటెండెంట్లు బ్రహ్మచారి, ప్రణతి తెలిపారు.

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షా కేంద్రాన్ని హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు. కాగా, ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షకు 309 మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చీఫ్ సుపరింటెండెంట్ వెంకటరమణ తెలిపారు.

ఉత్తర తెలంగాణ బీజేపీ కంచుకోటగా మారింది

● బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి



నేరేడుచర్లలో సంబరాల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి, నాయకులు, కార్యకర్తలు

నేరేడుచర్ల : ఉత్తర తెలంగాణ బీజేపీ కంచుకోటగా మారిందని బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడాన్ని హర్షిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నేరేడుచర్లలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కోమరయ్య, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి విజయం సాధించడంతో ఉత్తర తెలంగాణలో కషాయం ఎగిరిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పొర్తనబోయిన విజయ్‌కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పాలకీడు మండల పార్టీ అధ్యక్షుడు నరేనాయక్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌నాయుడు, వెంకట్‌రెడ్డి, అశోక్, నారాయణరెడ్డి, నాగేశ్వర్‌రావు, రాజేష్‌రెడ్డి, జగతయ్య, శంకర్‌రెడ్డి, నాగయ్య, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, సైదులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీల గెలుపు కాంగ్రెస్ పతనానికి నాంది

గరిడేపల్లి : నరేంద్రమోదీ విధానాలకు ఉపాధ్యాయులు, మేధావులు, పట్టభద్రులు మద్దతు తెలుపుతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఎమ్మెల్సీలుగా కొమరయ్య, అంజిరెడ్డిలు గెలుపొందిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పతనానికి ఈ విజయం నాంది అని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింగ్ అంజయ్య, పార్టీ నాయకులు పోకల వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, రామినేని కృష్ణయ్య, చిత్తలూరి సోమయ్య, శోభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

హుజూర్‌నగర్ : రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం హుజూర్‌నగర్‌లో పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అడ్డరోడ్డు చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు అంబళ్ల నరేష్ గౌడ్, మండల అధ్యక్షుడు గంగసాని నరపరెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు కుందూరు కోటిరెడ్డి, నాయకులు ఇంటి రవి, లక్ష్మణ్, నాగరాజు, శ్రీకాంత్, రామయ్య, కనకయ్య, సుధీర్, హరిభజన్ సింగ్, నరేందర్, నరేష్, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మఠంపల్లి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటశివ, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ రెండు సీట్లలో విజయం సాధించడంపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం నడిగూడెం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బండారు వీరాబు, మాజీ అధ్యక్షుడు రొడ్డ శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పాపయ్య, నాయకులు భిక్షారెడ్డి, రామకృష్ణ, గుర్వయ్య, వినోద్, మహేష్, గోపిరెడ్డి, గురుస్వామి, గోపాలకృష్ణ, శ్రీధర్, పాల్గొన్నారు.

మోతెలో..

మోతె : ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రెండు స్థానాల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా మోతె మండల కేంద్రంలో గురువారం బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా శంకర్‌నాయక్, బానోతు శ్రీను నాయక్, మైనంపాటి శ్రీనివాస్‌రెడ్డి, మల్సూర్ నాయక్, పెరుగు మధు, నాగం వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, ధర్మారెడ్డి, వెంకటరెడ్డి, సోమగాని సోమేష్‌గౌడ్, కృష్ణమూర్తి, గుగులోతు కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో విజయోత్సవ ర్యాలీ



మోతెలో..

సాయి మందిరంలో అన్నదానం

కోదాడరూరల్ : మండలంలోని నల్లబండగూడెం శివారులో గల సాయి మందిరంలో గురువారం రూరల్ ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం పెద్ద మోదుగుపల్లికి చెందిన కనగాల కోటయ్య, తులశమ్మ దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కనగాల పుల్లరావు, రజిని, ముంద్రా రంగారావు, శరభేశ్వరరావు, రామారావు, రమేష్, శివరామకృష్ణ, నల్లపాటి నరసింహారావు ఉన్నారు.

మునగాలలో..

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయం ఆవరణలో గల షిర్డీసాయి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలిశెట్టి బుచ్చిపాపయ్య, వేనేపల్లి వీరబాబు సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. మందిరం నిర్వాహకులు దేవినేని రవికుమార్, పూజారి వెంకటేశ్వర్లు, భక్తులు బాలాజీ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

మునగాల : మండల కేంద్రంలోని సాయిగాయత్రి విద్యానిలయంలో విద్యార్థులకు గురువారం కోదాడ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది సైదులు, వెంకన్న, శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రవన్న వర్ధంతి సభను జయప్రదం చేయాలి



సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

కోదాడరూరల్ : ఖమ్మంలో ఈ నెల 11న సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి రవన్న 9వ వర్ధంతి సభను విజయవంతం చేద్దామని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లా ఎదుట సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నక్సల్బరీ మేఘ గర్జనతో విప్లవ ఉద్యమంలో అడుగుపెట్టిన ఆయన పీడిత ప్రజల విముక్తి కోసం అనేక పోరాటాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో అలుగుబెల్లి సత్యనారాయణరెడ్డి, పోకల మైసయ్య, వీరబాబు, విజయ్, సైదులు, నరసింహారావు, గౌస్ ఉన్నారు.

9 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

మునగాల : మండలంలోని రేపాలలో శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నర్సింహులగూడెంలో ఈనెల 9వ తేదీ నుంచి 16 వరకు కేసీఎం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 97033 00559, 83746 95622 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.